## జాతకం

# గ్రహదోషములు – పరిహారములు

**బుధుడు:** జాతక చక్రంలో బుధుడు బలహీనంగా ఉన్నట్లయితే.. నరాల బలహీనత, జ్ఞాపకశక్తి లేకపోవటం, చదువులో అభివృద్ధి లేకపోవడం, నత్తిగా మాట్లాడడం, వ్యాపారాల్లో నష్టాలు, సరైన సమయానికి సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం, తెలివితేటలు లేకపోవడం, కుటుంబంలోని స్త్రీల వలన ఇబ్బందులు, షేర్లయందు నష్టం కలుగుట, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, చర్మవ్యాధులు, తీర్పులు సరిగా చెప్పలేకపోవడం, అనుమానం, తరుచూ ధననష్టం మొదలగునవి జరుగుచున్నప్పుడు బుధ గ్రహ దోషంగా గుర్తించి.. బుధ గ్రహానుగ్రహం కొరకు విష్ణు సహస్రనామం పారాయణ చేయడం, వేంకటేశ్వరస్వామి వారిని, విఘ్నేశ్వర స్వామి వారిని ప్రార్థించుట, వారికి సంబంధించిన క్షేత్రాలను దర్శించుట, ఆవుకు పచ్చగడ్డి, తోటకూర లాంటివి ఆహారంగా ఇచ్చుట, పెసలు దానం చేయుట, విద్యార్థులకు పుస్తకాలను దానం చేయట వలన బుధుని యొక్క అనుగ్రహం కలుగుతుంది.

**గురువు:** జాతకంలో గురువు బలహీనంగా ఉన్నచో జీవితంలో సుఖము, సంతోషం లేకపోవుట, దైవం పై నమ్మకం లేకపోవుట, పెద్దల యందు గౌరవం లేకపోవుట, ఆచారములు పాటించకుండుట, సాంప్రదాయ విరుద్ధంగా ప్రవర్తించుట, తరుచూ అనారోగ్యానికి గురి అగుట, అహంభావం, భోజనప్రియత్వం, గురువుల పై గౌరవం లేకపోవుట, సొంత ఊరిలో అభివృద్ధి లేకపోవుట, ఉన్నత విద్యకు ఆటంకాలు, నియంతగా ప్రవర్తించుట, ధనమునకు ఇబ్బందులు కలుగుట, ఎన్ని పూజలు, వ్రతాలు చేసినా ఫలితం లేకపోవుట, జీర్ణశక్తి లేకపోవుట, లివర్‌కు సంబంధించిన వ్యాధులు కలుగుచున్నప్పుడు గురుగ్రహ దోషంగా గుర్తించి గురు గ్రహ అనుగ్రహం కొరకు గురుచరిత్ర పరాయణ చేయడం, గురువులను గౌరవించుట, దైవ క్షేత్రములు సందర్శించుట, శనగలు దానం చేయుట, పంచముఖ రుద్రాక్షను లేదా కనక పుష్యరాగమును ధరించవచ్చును.

**శుక్రుడు:** జాతకంలో శుక్రుడు బలహీనముగా ఉన్నప్పుడు స్త్రీలకు అనారోగ్యము కలుగుట. వాహన సౌఖ్యము లేకపోవుట. భార్యాభర్తల మధ్య అన్యోన్యత లేకపోవుట. వ్యసనముల యందు ఆసక్తి, వివాహం ఆలస్యం అగుట, కిడ్నీ వ్యాధులు, కంటి యందు శుక్లములు వచ్చుట, మధుమేహము, మూత్ర సంబంధ వ్యాధులు కలుగును. వ్యభిచారం, మత్తుపానీయాలు సేవించుట,



కుటుంబంలోని స్త్రీలకు అనారోగ్యము, వారి యొక్క అభివృద్ధి సరిగా లేనప్పుడు శుక్ర గ్రహ దోషముగా గుర్తించి శుక్ర గ్రహ అనుగ్రహం కొరకు లక్ష్మీ అమ్మవారిని పూజించుట, లక్ష్మీ స్తోత్రము పారాయణం చేయుట, బొబ్బర్లు దానం చేయుట, వివాహం కాని స్త్రీలకు వారి వివాహం కొరకు సహకరించుట, స్త్రీలను గౌరవించుట. వజ్రం ఉంగరం ధరించుట, సప్తముఖి రుద్రాక్షను ధరించుట వలన శుక్ర గ్రహ అనుగ్రహము పొందవచ్చును.

**శని:** ఆయుష్షు కారకులు అయిన శని జాతక చక్రము నందు బలహీనముగా ఉన్నచో బద్ధకము, అతినిద్ర దీర్ఘకాలిక వ్యాధులు, సరయిన ఉద్యోగము లేకపోవుట, జన సహకారం లేకపోవుట, ఎముకలు, కీళ్లు, నరములకు సంబంధిచిన వ్యాధులు, తల్లిదండ్రులలో విరోధములు, ఇతరుల ఆధీనములో పని చేయుట, సేవకా వృత్తి, నీచ వృత్తులు చేపట్టుట, గౌరవం లేకపోవుట, వ్యసనపరుడు అగుట, చెడు వ్యక్తులతో సహవాసం, మలినముగా ఉండుట, పాడుపడిన గృహముల యందు జీవించుట, ఇతరుల ఇంట్లో జీవనము సాగించుట, భార్య పిల్లలు అవమానించుట, కుటుంబమును విడిచి అజ్ఞాతముగా జీవించుట, సరయిన భోజనం కూడా లేకపోవుట మొదలగు కష్టములు కలుగును. శని గ్రహ అనుగ్రహమునకు శివునికి అభిషేకము చేయుట. విష్ణు సహస్ర నామాలు పారాయణం చేయుట. శనివారము నియమముగా ఉండుట, ఆంజనేయ స్వామి వారిని ఆరాధించుట, హనుమాన్ చాలిసా పారాయణం చేయుట, స్వామి అయ్యప్ప మాల ధారణ చేయుట, శని గ్రహానికి శని త్రయోదశి రోజున తైలాభిషేకం చేయుట. నల్ల నువ్వులు దానము చేయుట, వృద్ధులకు, బీదవారికి చెప్పులు, దుప్పటి, గొడుగు, స్టీలు వస్తువులు దానం చేయుట, నీలము ఉంగరం గాని నాలుగు ముఖములు గల రుద్రాక్షను ధరించుట వలన శని గ్రహ అనుగ్రహం కలుగుతుంది. ■

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

**పేరు** : ..............................

**పుట్టిన తేదీ** : ..............................

**పుట్టిన సమయం** : .......................

**పుట్టిన వూరు (మండలం)** : .............

**ప్రశ్న** : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

**'జాతకం'**
**'సూర్య' ఆదివారం**
*సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీ హిల్స్, హైదరాబాద్–33, ఫ్యాక్స్: 040 2360 0024*

sunday@suryaa.com

**SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072.**

## 19-04-2015 నుండి 25-04-2015 రాశిఫలం



**మేషం: Aries**( అశ్విని, భరణి, కృత్తిక – 1) ఈ రాశి వారు ఈ వారం నూతన వ్యాపారాలు చేయడానికి ప్రయత్నిస్తారు. అధిక శ్రమ ప్రయాణాల వల్ల అనారోగ్యానికి గురవుతారు. అధికారుల సహకారంతో పనులు పూర్తి చేసుకుంటారు. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. కంటికి సంబంధించిన అనారోగ్యం కలుగుతుంది. దగ్గరి బంధువులతో అభిప్రాయ భేదాలు వస్తాయి. కుటుంబంలో పెద్ద వయసులో ఉన్న స్త్రీలకు అనారోగ్యం కలుగుతుంది.



**వృషభం: Taurus** (కృత్తిక – 2,3,4, రోహిణి, మృగశిర – 1,2):వృత్తిలో హోదా పెరుగుతుంది. అనుకున్నది సాధించగలిగామన్న తృప్తి కలుగుతుంది. ముందుగా అనుకున్న ప్రయాణాలు వాయిదా పడతాయి. షేర్ మార్కెట్‌లో ఉన్న వారు సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం వల్ల నష్టపోతారు. స్త్రీలకు నూతన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. పిల్లల చదువు కొరకు అధిక మొత్తంలో ధనం ఖర్చు చేయవలసి వస్తుంది. మీది కాని ధనం లభిస్తుంది.



**మిథునం: Gemini** (మృగశిర –3,4, స్థిరాస్తులు కొనుగోలు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. మర్కెటింగ్ రంగంలో ఉన్నవారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రత్యర్థులపై విజయం లభిస్తుంది. వృత్తిరీత్యా ఎక్కువ ప్రయాణాలు చేయాల్సివస్తుంది. భార్యాభర్తల మధ్య ఎడబాటు వస్తుంది. శుభకార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగస్థులకు ఆదాయం పెరుగుతుంది.



**కర్కాటకం: Cancer**(పునర్వసు –4,) ఈవారం అన్ని విధాలా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులకు వృత్తిలో అభివృద్ధి వస్తుంది. ఆదాయం పెరుగుతుంది. స్థిరాస్తులపై ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయి. సోదరుల సహకారం పెరుగుతుంది. గృహావసరాల కొరకు ఎక్కువ మొత్తంలో ధనం ఖర్చు చేయవలసి వస్తుంది.



**సింహం: Leo** (ముఖ, పుబ్బ, ఉత్తర –1): అనుకున్న లక్ష్యం పూర్తిచేస్తారు. రాజకీయ నాయకులకు గుర్తింపు లభిస్తుంది. స్థిరాస్తులపైన పెట్టుబడులు పెడతారు. వాహనలాభం కలుగుతుంది. ఉద్యోగస్తులకు ఉన్నత పదవి లభిస్తుంది. ఆదాయం పెరగుతుంది. కుటుంబంలో ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయి. ముందుగా అనకున్న ప్రయాణాలు వాయిదాపడతాయి.



**కన్య: Virgo** ( ఉత్తర – 2,3,4, హస్త, చిత్త –1,2): బంధువులతో విరోధం వస్తుంది. అనకున్న ధనం సకాలంలో రాకపోవడం వల్ల ముఖ్యమైన పనులు వాయిదాపడతాయి. అయినవారి నుండి మాట పడాల్సివస్తుంది. ఉద్యోగస్తులకు అనుకోని మార్పులు కలుగవచ్చు. కొత్త ఉద్యోగం వెతుక్కునే పరిస్థితులు కలుగుతాయి. పెద్దవారి సహకారంతో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి. గృహంలో అశాంతిగా ఉంటుంది.



**తుల: Libra** (చిత్త –3,4, స్వాతి, విశాఖ –1,2,3):కొన్ని కొత్త అవకాశాలు వస్తాయి. అనుకున్న పనులు సకాలంలో పూర్తిచేయలేరు. ప్రభుత్వ ఉద్యోగులకు అధికారుల నుండి ఇబ్బందులు ఎదురవుతాయి. అనారోగ్యం కారణంగా ముఖ్యమైన పనులు వాయిదాపడే అవకాశం ఉన్నది. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులు ఉన్నత విద్య కొరకు చేయు ప్రయత్నం ఫలిస్తుంది.



**వృశ్చికం: Scorpio** (విశాఖ –4 ఆదాయం పెరుగుతుంది. సంతానం కోరకునే నూతన దంపతులకు సంతానలాభం కలుగుతుంది. విద్యార్థులు అనకున్న లక్ష్యం సాధిస్తారు. భార్యకు అనారోగ్యం కులుగుతుంది. నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. బంధువుల నుండి ఊహించని రీతిలో విరోధం వస్తుంది. రహస్యంగా స్త్రీలను కలుసుకుంటారు.



**ధనుస్సు: Sagittarius** (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ –1): వృత్తిలో శ్రమ అధికంగా ఉంటుంది. అధికారంలో ఉన్నవారితో శత్రుత్వం వస్తుంది. కోర్టు సమస్యల నుండి పరిష్కారం లభిస్తుంది. చెడ్డవారి సలహా విని మంచివారిని దూరం చేసుకుంటారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యం పూర్తి చేస్తారు.



**మకరం: Capricorn** వృత్తిలో ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయి. మంచివారి సహకారంతో అనుకున్న లక్ష్యం పూర్తి చేస్తారు. స్థిరాస్తులపై ఆదాయం పెరుగుతుంది. జాయింట్ వ్యాపారం చేసేవారికి భాగస్తుల నుండి వ్యతిరేక ఫలితాలు వస్తాయి. భార్యకు అనారోగ్యం కలుగుతుంది. ఋణదాతల నుండి ఒత్తిడి వస్తుంది.



**కుంభం: Aquarius** పెద్దమొత్తంలో ధనం చేతికందుతుంది. పాత మిత్రులతో కలిసి కొన్ని కొత్త కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ ఉద్యోగులకు అనవసర బదిలీలు జరుగుతాయి. కొత్త వ్యక్తులతో పరిచయాలు కలుగుతాయి. విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరకుంటారు. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది. కుటుంబంలో శభకార్యం జరుగును. మంచి పనులకు ధనసహాయం చేస్తారు. ఆద్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.



**మీనం: Pisces** (పూర్వాభాద్ర –4,) వృత్తి వ్యవహారాల్లో అనూహ్యమైన అభివృద్ధి లభిస్తుంది. అనారోగ్య సమస్యలు, అనవసర ఖర్చుల నుండి విముక్తి లభిస్తుంది. భార్యతో ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయి. ఉద్యోగస్తులకు కోరకున్న చోటుకు బదిలీ అవుతుంది. స్త్రీలకు అనారోగ్య సమస్యలు వస్తాయి. విద్యార్థులు అనుకున్న లక్ష్యం పూర్తిచేస్తారు.

*డా॥ ఈడుపుగంటి పద్మజారాణి*
*జ్యోతిష్య వాస్తు పండితురాలు, ఫోన్: 8143383814.* **www.padmamukhi.com**